


శుక్రవారం 28 నవంబర్ 2025 | పేజీలు : 10



### నామినేషన్ల ప్రక్రియలో

# పొరపాట్లకు తావివ్వొద్దు

## ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్పతి నాయక్

పాపన్నపేట్ ఎంపీడీవో కార్యాలయంలో మొదటి దశ సర్పంచ్ ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ప్రక్రియను ఎన్నికల అబ్జర్వర్ భారతి లక్పత్ నాయక్, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,అదనపు కలెక్టర్ నగేష్, డిపిఓ యాదయ్య తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి సాధారణ పరిశీలకులు భారతి లక్పతి నాయక్ మాట్లాడుతూ గ్రామ ప్రంచాయతీల ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసే క్రమంలో కావలసిన ధృవ పత్రాలను సమర్పించడం లాంటి విషయాలను అభ్యర్థులకు తెలియజేయా లని ఆమె సూచించారు. నామినేషన్ల ఫారాలను స్పష్టంగా చూసి వాటిల్లో ఏవైనా తప్పులు వుంటే సరిచేసుకునే విధంగా సహకరించాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల నిబంధన మేరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు, జిల్లాలో పకడ్బందీగా, పారదర్శకంగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.



### నామినేషన్ ప్రక్రియను

# సజావుగా నిర్వహించాలి

- నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్
- రేగోడు, శంకరంపేట ఆర్ , అల్లాదుర్గ్, టేక్మాల్ ఎంపీడీవో కార్యాలయాల్లో నామినేషన్ ప్రక్రియ పరిశీలన

# శివ్వంపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం



పార్టీల అధిష్టానాలు కూడా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేస్తూ,ప్రతి గ్రామంలో గెలుపు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాయి. స్థానిక సమస్యలు,అభివృద్ధి పనులు,ప్రజా సంక్షేమ పథకాల అమలు ఎన్నికల్లో ప్రధానాంశాలుగా మారనున్నాయి.

ఇక ఓటర్లను ఆకట్టుకునేలా ప్రతి పార్టీ తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేస్తోంది. రాబోయే రోజుల్లో నామినేషన్లు, ప్రచార సమావేశాలతో ఎన్నికల ఊపుమారుతుంది.స్థానిక ప్రజలు కూడా ఈ ఎన్నికలపై ఆసక్తి చూపుతూ,ఈసారి ఎవరు ముందంజలో ఉంటారన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి.

శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 27:



## స్థానిక ఎన్నికల ముందు కాంగ్రెస్‌లో చేరికలు

**వెల్దుర్తి ప్రజాజ్యోతి నవంబర్ 27** స్థానిక ఎన్నికల వేళ మెదక్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేత దిశగా పట్టు మరింతగా పెంచుకుంటోంది. వెల్దుర్తి మండల కేంద్రం పరిధిలోని దామరంచ గ్రామానికి చెందిన ఇతర పార్టీకి చెందిన 25 మంది కార్యకర్తలు గురువారం నాడు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికలు నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఆవుల రాజిరెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. కొత్తగా చేరిన వారికి పార్టీ కండువాలు అందజేస్తూ పార్టీలోకి ఆహ్వానించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే మా పార్టీ లక్ష్యమని, దీంతో ఆకర్షితులై యువత, కార్యకర్తలు కాంగ్రెస్ వైపు వస్తున్నారని అయన పేర్కొన్నారు. చేరిక కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ స్థానిక సమస్యల పరిష్కారానికి రాజిరెడ్డి నాయకత్వమే సమాధానమని నూతనంగా చేరిన వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి, నరసింహారెడ్డి, తలారి నర్సింలు,మండల కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు పాల్గొన్నారు.

## మల్లన్న జాతరకు రావాలని ఆహ్వానం



**సిర్గాపూర్ డిసెంబర్ 27(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా** సిర్గాపూర్ లోని మల్లన్న స్వామి ఆలయం జాతరకు హాజరుకావాలని ఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డికి గురు వారం ఆహ్వాన పత్రిక అందజేశారు. రేపటి నుంచి వారం రోజులు జరగనున్న మల్లన్న స్వామి ఆలయం మూడో వార్షికో త్సవ కార్యక్రమాల్లో పాల్గొనాలని యాదవ సంఘం సభ్యులు నర్సింలు యాదవ్, పండరి యాదవ్, రాజు కోరారు. నరసింహారెడ్డి, రాంసింగ్, సంజీవ్ పాటిల్, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు నర్సాగౌడ్, రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

## శివ్వంపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి ప్రారంభం

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 27:** పార్టీల అధిష్టానాలు కూడా అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను వేగవంతం చేస్తూ,ప్రతి గ్రామంలో గెలుపు సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నాయి. స్థానిక సమస్యలు,అభివృద్ధి పనులు,ప్రజా సంక్షేమ పథకాల అమలు ఎన్నికల్లో ప్రధానాంశాలుగా మారనున్నాయి.ఇక ఓటర్లను ఆకట్టుకునేలా ప్రతి పార్టీ తమ ప్రచార వ్యూహాలను సిద్ధం చేస్తోంది.రాబోయే రోజుల్లో నామినేషన్లు,ప్రచార సమావేశాలతో ఎన్నికల ఊపుమారుతుంది.స్థానిక ప్రజలు కూడా ఈ ఎన్నికలపై ఆసక్తి చూపుతూ,ఈసారి ఎవరు ముందంజలో ఉంటారన్న చర్చలు జోరుగా సాగుతున్నాయి.

# నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

### - కలెక్టర్ రాహుల్ రాజ్



**టేక్మాల్ (ప్రజాజ్యోతి) నవంబర్ 27:**గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ మెదక్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 06మండలాలైన , అల్లాదుర్గ్, రేగోడు, టేక్మాల్ హవేలీ గన్పూర్, పాపన్నపేట , శంకరంపేట ఆర్, 160 సర్పంచ్, 1402వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపధ్యంలో రేగోడు, శంకరంపేట ఆర్, అల్లాదుర్గ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రియాజుద్దీన్ , మండల తహసిల్దార్ తులసిరాం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికల సందడి

పంచాయతీ ఎన్నికల సందడంతా పల్లెసీమలకు చేరింది. గురువారం పంచాయతీల వారీగా రిటర్నింగ్ అధికారుల ద్వారా ఎలక్షన్ నోటీస్ విడుదలచేసి నోటీస్ బోర్డుపై అతికించడంతో నామినేషన్ల ప్రక్రియ మొదలుకానుంది. గురువారం నుంచి మూడురోజుల పాటు తొలి విడత ఎన్నికలకు (సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు) ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5 గంటల దాకా నామినేషన్లు స్వీకరించనున్నారు. డిసెంబర్ 11న తొలిదశలో 189 మండలాల్లో 4,236 సర్పంచ్, 37,440 వార్డుసభ్యుల స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

మొత్తం మూడుదశల్లో (డిసెంబర్ 11, 14, 17 తేదీల్లో) ఈ ఎన్నికలు జరగనున్నాయి.

**క్లస్టర్ కేంద్రాల్లో..**

ప్రతి గ్రామంలో కాకుండా మూడు, నాలుగు గ్రామాలను కలిపి ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేశారు. సర్పంచ్, వార్డు సభ్యు ల స్థానాలకు పోటీ చేసే అభ్యర్థులు ఆయా క్లస్టర్ కేంద్రాల్లోనే నామినేషన్లను దాఖలు చేయాల్సి ఉంటుంది. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు రిటర్నింగ్ ఆఫీసర్లు (ఆర్వోలు), అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లుగా (ఏఆర్వోలు) గెజిటెడ్ హోదా కలిగిన అధికారులనే నియమించారు. ప్రభు త్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సూపరింటెండెంట్ స్థాయి అధికారులు సర్పంచ్, వార్డు సభ్యులుగా పోటీచేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరిస్తారు. నామినేషన్‌పత్రంతోపాటే డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుంది. సర్పంచ్ పదవికి పోటీచేసే ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులు రూ.వెయ్యి, ఇతరులు రూ.2 వేలు డిపాజిట్‌చేయాలి. వార్డు సభ్యుడి పదవికి ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థుల నామినేషన్ రుసుం కింద రూ.250, ఇతరులు రూ.500 చెల్లించాలి.

అభ్యర్థులు డిపాజిట్‌ను నగదురూపంలో ఆర్వోకు చెల్లిస్తే రశీదు ఇస్తారు. ఆ రశీదును నామినేషన్‌పత్రానికి జోడించాలి. అభ్యర్థులు తప్పనిసరిగా పంచాయతీలో ఓటర్ల జాబితాలో ఓటరుగా నమోదై ఉండాలి. నామినేషన్ల స్వీకరణ మొదలు కానుండడంతో గ్రామాల్లో పోటీకి ఆశావహులు సన్నాహాలు చేసుకుంటున్నారు.

**అర్హతలివీ...** ' నామినేషన్ల పరిశీలన తేదీ నాటికి అభ్యర్థి 21 ఏళ్ల వయసు పూర్తి చేసుకుని ఉండాలి. ఎస్టీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో అభ్యర్థులు తెలంగాణకు సంబంధించిన షెడ్యూల్డ్ తెగలుగా ప్రకటించిన ఏదేని ఒక కులం, తెగకు (కమ్యూనిటీకి) చెందిన వారై ఉండాలి.

' ఎస్సీలు, బీసీలకు రిజర్వ్ చేసిన స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులు రాష్ట్రానికి సంబంధించిన షెడ్యూల్డ్ కులాలు లేదా వెనుకబడిన తరగతులుగా ప్రకటించిన సామాజిక వర్గానికి చెందినవారై ఉండాలి.

**బ్యాంక్ ఖాతా తెరవాల్సిందే...**

ఎన్నికల వ్యయ పర్యవేక్షణకు వీలుగా ఎన్నికల్లో చేసే ఖర్చు నిమిత్తం ప్రతీ అభ్యర్థి ప్రత్యేకంగా ఏదో ఒక జాతీయ బ్యాంక్‌లో ఖాతా తెరవాలి. నామినేషన్ దాఖలు సమయంలో సంబంధిత రిటర్నింగ్ అధికారికి లిఖితపూర్వకంగా అభ్యర్థి బ్యాంక్ ఖాతా వివరాలు తప్పకుండా తెలియజేయాలి. ఆ ఖాతానుంచే అభ్యర్థి తన మొత్తం ఎన్నికల వ్యయాన్ని ఖర్చుచేయాలి. గతానికి భిన్నంగా ఈసారి పోటీలో ఉన్న అభ్యర్థులు తమ రోజువారీ ఖర్చు వివరాలను మండల పరిషత్ అభివృద్ధి అధికారుల (ఎంపీడీఓ)కు సమర్పించాలి.

**అనర్హతలు...**

' క్రిమినల్ కేసుల్లో శిక్ష పడితే పోటీకి అనర్హులు. శిక్ష ముగిసిన తేదీ నుంచి ఐదేళ్లపాటు ఈ అనర్హత వర్తిస్తుంది. పౌరహక్కుల పరిరక్షణ చట్టం–1955 ప్రకారం శిక్ష పడినవారు అనర్హులు.

# యాసంగికి సరిపడ యూరియా అందుబాటు లో ఉంచాలి





## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్

**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్ 27** కౌడిపల్లి గ్రామానికి చెందిన చంద్రం ప్రవీణ్ గౌడ్ 38 ఈనెల 25 న మృతి చెందాడు విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గురువారం ప్రవీణ్ కుటుంబాన్ని పరమర్శించారు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. చిన్నవయసు లో ప్రవీణ్ మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పట్లోరి శ్రీనివాసరావు, గౌడ జన పోరాట హక్కుల సమితి జిల్లా అధ్యక్షుడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు చంద్రం కృష్ణ గౌడ్, శ్రీ నూతన గౌడ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పటేల్ వెంకటేష్ గౌడ్, పెద్దలు పొన్నం మనోహర్ గౌడ్, పుడరీకం గౌడ్, సత్యనారాయణ గౌడ్, కృష్ణ గౌడ్ , కిషోర్ గౌడ్, దేవుల పల్లి రాములు ,నర్సింహారెడ్డి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్లను పర్యవేక్షించిన: సిర్గాపూర్ ఎస్సై మహేష్

**సిర్గాపూర్ డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలంలోని పలు పోలింగ్ బూత్లను ఎస్సై మహేష్ తమ సిబ్బందితో కలిసి గురువారం పర్యవేక్షించారు. జీపీ ఎన్నికల సందర్భంగా పెద్ద, చిన్నాముబారక్ పూర్, గరిడేగామ, బొక్కస్ గామ, అంతర్గామ గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేసిన ఎన్నికల బూత్లను పరిశీలించారు. ఈ మేరకు వివరాలను నమోదు చేసుకున్నారు. కొన్ని గిరిజన తండాలు సమస్యాత్మకంగా ఉన్నాయని వీటిపై ప్రత్యేక ఫోకస్ పెట్టినట్లు చెప్పారు. ఆయనతో పాటు సిబ్బంది ఉన్నారు.




## జిల్లా వ్యవసాయ శాఖ అధికారి దేవ్ కుమార్ ,





**కౌడిపల్లి ప్రజా జ్యోతి నవంబర్27** మండల కేంద్రమైన కౌడిపల్లి రైతు వేదిక లో గురువారం నర్సాపూర్ , కౌడిపల్లి డివిజన్లో విత్తన, ఎరువులు పురుగుమందుల డీలర్లు కు సమావేశం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.యాసంగిని సీజన్ ప్రారంభం అయింది కాబట్టి అందరు స్టాక్ బోర్డులు, లైసెన్స్ డిస్ప్లే చెయ్యాలి, రెజిస్టర్ , బిల్ బుక్స్ కరెక్ట్ గా మెయింటెయిన్ చెయ్యాలి, ప్రిన్సిపల్ సర్టిఫికేట్ 0 ఫారమ్లలో చేసుకోవాలి.యాసంగికి సరిపడ యూరియా అందుబాట్లో ఉంచా లని.యూరియా కిబదులుగా గా నానో యూరియా వడకం కూడా రైతులు పెంచాలి అన్నారు.ఎరువులు ఆదిక ధారలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటము అన్నారు.వరి కోయ్యలను కాల్చడం వల్ల భూమికి నష్టం జరుగుతుని అని సూచించారి.వరి కోయ్యాలను కాల్చడం వల్ల భూమిలో ఉన్న మిత్ర పురుగులు చనిపోతయి పైపొరలో ఉన్న సేంద్రీయం తగ్గిపోయి దిగుబడి తగ్గింది అన్నారు.కాల్చడం బదులుగా నిటీని పెట్టి 150కిలోల సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎకరం పొలం కి 15 రోజులు తరవాత దున్నడం వల్ల సేంద్రీయం కార్బన్ పెరుగుతుంది.ఎంతేకాకుండా 5 శాతం దిగుబడి పెరుగుతాంది అన్నీ తేలిపారు. ఈ కార్యక్రమలో , ఏడీఏ టెక్నికల్ వినయ్ , ఏడీఏ నర్సాపూర్ సంధ్యారాణి, ఏడీఏ కౌడిపల్లి పుణ్యవతి, ఏవో టెక్నికల్ సిబ్బంది , నర్సాపూర్ , కౌడిపల్లి డివిజన్ మండల వ్యవసాయ అధికారులు, ఏ ఈ ఓ లు తదితరులు ఉన్నారు.

## మహా పడిపూజ కార్యక్రమం నిర్వహణ.. ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి ఆధ్వర్యంలో. తనయుడు.కన్య స్వామి పి. అనురాగ్ రెడ్డి.

**కల్హే ర్. 27. నవంబర్ ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవరెడ్డి తనయుడు కన్నె స్వామి పి. అనురాగ్ రెడ్డి ఆధ్వర్యంలో మహా పడి పూజ కార్యక్రమాన్ని శాసనసభ్యుల స్వగృహంలో నిర్వహించడం జరిగింది. సంకల్ప సిద్ధి శరణం అయ్యప్ప. మహా నిత్య బ్రహ్మచర్య గల స్వామి అయ్యప్ప పడిపూజ కార్యక్రమానికి కల్హే ర్ మండలానికి చెందిన తద్గురి సంగప్ప గురు స్వామి. కన్నె స్వామి కట్ట శ్రీనివాస్.అవుసుల వీరప్ప గదా స్వామి. మాదాస్ రాజేశ్వర్ గౌడ్. వీరుశెట్టి గురుస్వామి శ్రీ అయ్యప్ప మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు పాటించాలి

### -కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి



**కల్హే ర్. 27. నవంబర్ ప్రజా జ్యోతి** గ్రామపంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమ్ముల్లో ఉంటుంది. కావున ప్రతి ఒక్కరూ నియమావళిని పాటించాలని కంగ్టి సిఐ వెంకట్ రెడ్డి తెలిపారు. గురువారం ఓ ప్రకటనలో మాట్లాడుతూ.. ఎన్నికల సందర్భంగా మండలంలో 163బీఎన్ఎస్-ఎస్ (144)సెక్షన్ అమల్లో ఉంటుందని సభలు,సమావేశాలు,ర్యాలీలకు అనుమతి లేకుండా తీస్తే కేసులు నమోదు చేస్తామని.. నాయకులు, ప్రజలు,వాహనదారులు నిబంధనలు పాటించాలని చెప్పారు.ఎవరైనా గొడవలు సృష్టించిన, సోషల్ మీడియాలో వ్యక్తిగత విమర్శలు చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే లావాదేవీల వివరాలు లేకుండా అధిక మొత్తంలో నగదును తరలిస్తే సీజ్ చేస్తామని, వ్యక్తిగతంగా రూ. 50 వేలకు మించి వాహనాల్లో తీసుకెళ్లినా స్వాధీనం చేసుకుంటా మని పేర్కొన్నారు.ఎన్నికల కోడ్ డిసెంబర్ 17వ తేదీ వరకు ఉంటుందని తెలిపారు. మండల ప్రజలు ఎన్నికల కోడ్ నియమ నిబంధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించాలని పేర్కొన్నారు.



## పేటలో మొదలైన స్థానిక నామినేషన్ లు

## తొలి రోజు 8 నామినేషన్ పత్రాలు స్వీకరణ..

పెద్ద శంకరంపేట్ (ప్రజా జ్యోతి)
స్థానిక ఎలక్షన్ లో భాగంగా గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందర్భంగా గురువారం మొదటిరోజు ఉదయం నుండి సాయంత్రం ఐదు గంటల వరకు మండల పరిధిలోని గ్రామాల నుండి ఏడు సర్పంచ్ నామినేషన్లు వచ్చాయని పెద్ద శంకరంపేట్ పట్టణం నుండి ఒక సర్పంచ్ నామినేషన్ దరఖాస్తు పత్రాన్ని స్వీకరించినట్లు ఎంపీడీవో షాకిర్ అలీ తెలిపారు. పెద్ద శంకరంపేట్ కేంద్రం నుండి సర్పంచ్ నామినేషన్ ఒకటి, ..కోలపల్లి, రామోజీ పల్లి, మూసాపేట ,ఉత్తులూరు, టింకటి, గ్రామాల నుండి ఒక్కొక్క సర్పంచ్ నామినేషన్ దరఖాస్తులు వచ్చాయి ,వీరోజీ పల్లి గ్రామం నుండి రెండు సర్పంచ్ నామినేషన్ పత్రాలు స్వీకరించామని ఎంపీడీవో షాకిర్ అలీ తెలిపారు.. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్, ఆరే రమేష్, ఎంపీఓ క్రాంతి కుమార్, మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ శుద్ధి మహాపడి పూజతోనే సాధ్యం

## ఎమ్మెల్యే డాక్టర్ అనుపమ సంజీవరెడ్డి





నారాయణఖేడ్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో గురువారం కన్యాస్వామి డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి,మాజీ సర్పంచ్ పట్లోళ్ల విట్టల్ రెడ్డి, పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, పట్లోళ్ల సుధాకర్ రెడ్డి, పట్లోళ్ల లోకేష్ రెడ్డి పడిపూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవ్ రెడ్డి మాట్లాడుతూ... మానవులకు మనశ్శాంతి ఆత్మ శుద్ధి అయ్యప్ప స్వామి మహాపడి పూజతోనే సాధ్యం అవుతది అన్నారు. భక్తి మార్గంతోనే చెడు కనుమరుగై సన్మార్గంలో ప్రయాణించినప్పుడే ముక్తి లభిస్తుంది అన్నారు. ప్రపంచంలో భక్తిని మించిన శక్తి దేనికి లేదనితెలిపారు. భక్తి మార్గంతోనే సర్వ సుఖాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమం లో స్వాములు, గురు స్వాములు, భక్తులు నియోజకవర్గం లోని అన్ని మండలల ప్రజలు పాల్గొని మహాపడి పూజలో పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు పొందారు.

# నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

**పి . ప్రావీణ్య , జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్**

**సాధారణ ఎన్నికల పరిశీలకుని తో కలిసి కౌలంపేట, కాశీపూర్ నామినేషన్ స్వీకరణ కేంద్రాల పరిశీలన.**

**ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు కలెక్టర్ సూచన.**

**కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 276155 , హెల్ప్ డెస్క్ నెంబర్ 8125352721 .**



సంగారెడ్డి , నవంబర్ 27 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి
నామినేషన్ల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. గురువారం జిల్లాలోని కంది మండలం కౌలంపేట, కాశీపూర్ గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను గ్రామపంచాయతీ ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ ఐఏఎస్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఎన్నికల నామినేషన్ దరఖాస్తు ఫారాలు, సరిపడినన్ని అందుబాటులో ఉంచుకోవాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నామినేషన్ల స్వీకరణలో ఎలాంటి అపోహలకు తావు లేకుండా రిటర్నింగ్ అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలన్నారు. నామినేషన్ల సమయంలో అభ్యర్థులు తప్పనిసరిగా జీరో బ్యాంక్ బ్యాలెన్స్ అకౌంట్ వివరాలను సమర్పించాలని, వాటిని కచ్చితంగా నామినేషన్ల ప్రక్రియ మూసేలోపు అందజేసేలా అభ్యర్థులకు అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఆయా గ్రామ పంచాయతీలకు సంబంధించి వచ్చిన నామినేషన్ల దరఖాస్తు వివరాలను ఎన్నికల సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి విడత నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభమైనట్లు తెలిపారు. సంగారెడ్డి డివిజన్ లోని ఏడు మండలాలలోని 136 గ్రామపంచాయతీలకు సంబంధించి మొదటి విడతలో ఎన్నికలు జరగనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆయా గ్రామాలలో గురువారం ఉదయం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో పాటు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం ప్రారంభించినట్లు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కోసం 43 మంది రిటర్నింగ్ అధికారులు, 43 మంది సహాయ రిటర్నింగ్ అధికారులను నియమించినట్లు కలెక్టర్ తెలిపారు.

ఆయా క్లస్టర్ పరిధిలోని గ్రామపంచాయతీకు సంబంధించిన సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్లు రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు స్వీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల నోటిఫికేషన్ అమల్లోకి వచ్చినప్పటి నుండి ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి టీమ్లు అందుబాటులోకి వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ రెండు టీంలు తమ పరిధి గ్రామాలలో నిరంతరం అభ్యర్థుల ఎన్నికల ప్రచార తీరు, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించనున్నట్లు కలెక్టర్ వివరించారు . ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కోడ్ జిల్లాలో పటిష్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ , హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. ఎవరైనా పిర్యాదు లు ,సందేహాలు ఉన్నట్లతే కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్ 08455 276155 , హెల్ప్ డెస్క్ నెంబర్ 8125352721 , లలోసంప్రదించవచ్చునని తెలిపారు . కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ సుధీర్,తదితరులు ఉన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల కోసం సంగారెడ్డి జిల్లాకు పరిశీలకులను నియమించిన రాష్ట్ర ఎన్నికల సంఘం

## జిల్లాకు విచ్చేసిన సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు



సంగారెడ్డి,నవంబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణను నిస్పాక్షికంగా, పారదర్శకంగా, శాంతియుతంగా జరపడానికి రాష్ట్ర ఎన్నికల సంఘం ఇద్దరు అధికారులను పరిశీలకులుగా నియమించింది. జిల్లాకు పంచాయితీ ఎన్నికల సాధారణ పరిశీలకులుగా అధికారి పి. ఉదయ్ కుమార్ ను, వ్యయ పరిశీలకులుగా జిల్లా ఆడిట్ ఆఫీసర్ జి. రాకేష్ లను నియమించింది. ఎన్నికల ప్రక్రియలో సాధారణ పర్యవేక్షణ, అభ్యర్థుల ఖర్చుల పర్యవేక్షణ వంటి అంశాలను పరిశీలకులు పర్యవేక్షిస్తారు. ఎన్నికల పరిశీలకులు ఇద్దరూ జిల్లాకు విచ్చేసారు.గురువారం సాధారణ పరిశీలకులు పి. ఉదయ్ కుమార్, గారు జిల్లా కలెక్టర్ ప్రావీణ్యతో కలిసి కంది మండలం కవలంపేట గ్రామంలో నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను, నామినేషన్లను పరిశీలించారు. ఎన్నికల నిబంధనల మేరకు నడుచుకోవాలని వారు సూచించారు.కలెక్టర్ వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ ఓ సుధీర్,తదితరులు ఉన్నారు.వ్యయ పరిశీలకులు జి.రాకేష్ సంబంధిత అధికారులతో సమావేశమై ఎన్నికలలో అభ్యర్థులు ఖర్చు చేసే ప్రతి పైసా పై నిఘా ఉంచాలన్నారు. నిబంధనల మేరకు పారదర్శకంగా నడుచుకోవాలని ఆదేశించారు.



## టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా కలెక్టర్ జన్మదిన వేడుకలు

**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 27:** టీఎన్జీవోల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి కలెక్టర్ ను శాలువా పుష్పగుచ్చం తో సన్మానించి కేక్ కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని ఉద్యోగులు విధినిర్వహణలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని మరింత పారదర్శకత పెరిగే విధంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి జిల్లాను వేగవంతంగా అభివృద్ధి చేసే విధంగా తోడ్పాటు ఇవ్వాలని ఉద్యోగులకు సూచించారు. ఈ వేడుకలలో జిల్లా సహాధ్యక్షులు ఎండి ఇక్బల్ పాషా, కోశాధికారి ఎం చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి పోతురాజు శంకర్, మెదక్ యూనిట్ అధ్యక్షులు ఆరేళ్ల రామా గౌడ్, నాయకులు సంతోష్, శ్రీకాంత్, సత్యనారాయణ, సలీం, రిజ్వానలి, శివరాం, హారిక, రామకృష్ణ తదితర ఉద్యోగులు ఉన్నారు.

## గ్రామ పంచాయితీల నామినేషన్లకు కొరకు ఈ పత్రములు తప్పనిసరి !

### కల్హేర్. ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

**కల్హే ర్. 27. నవంబర్ ప్రజా జ్యోతి..** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లో గ్రామపంచాయతీ ఎన్నికల మూడో విడత కావాల్సిన పత్రములు. కనీస 21 ఏళ్ల వయస్సు ఉండాలి. సంబంధిత ప్రాంతం ఓటర్ లిస్టులో పేరు ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/బీసీ వారికి కుల సర్టిఫికేట్ జతచేయాలి. నిర్ణీత డిపాజిట్ సొమ్ము నేర చరిత్ర, ఆస్తులు, విద్యార్హతల అఫిడవిట్



చెల్లించాలి. ఇవ్వాలి. అఫిడవిట్లై అభ్యర్థి.ప్లస్. ఇద్దరు సాక్షుల సంతకాలు ఉండాలి. ఎలక్షన్ ఖర్చు నిర్వహిస్తానని డిక్లరేషన్ ఇవ్వాలి. ప్రతిపాదకుడు తప్పనిసరిగా అదే వార్డు/స్థానానికి చెందిన ఓటరు కావాలి.. మండల కేంద్రమైన. కల్హే ర్ లోని ట4ఊ నాలుగు నామినేషన్ సెంటర్లు ఏర్పాటు. రైతు వేదికగాలో నిర్వహించడం జరుగుతుంది. ప్రతి అభ్యర్థి ప్రభుత్వం ప్రతిపాదించిన. అన్ని అర్హతలు తెలుసుకొని నిర్ణీత సమయంలో నామినేషన్ సెంటర్కు చేరుకొని తమ నామినేషన్ పత్రాలను అందజేయగలరని. కల్హే ర్ ఎంపీడీవో మహేశ్వర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు ముమ్మరంగా ఏర్పాట్లు...

### -అభ్యర్థులు నామినేషన్కు ఒక్కరోజు ముందు కొత్త బ్యాంకు అకౌంట్ తెరవాల్సి వస్తుంది



**మనోహరాబాద్, నవంబర్ 27 ( ప్రజా జ్యోతి )** మండలంలోనిఈ నెల 30 నుండి డిసెంబర్ -02 వరకు నామినేషన్ల. స్వీకరణ నామినేషన్ వేసే అభ్యర్థులు కొత్తగా బ్యాంక్ అకౌంట్ ను తెరుచుకోవాలి. ఎలాంటి ఇబ్బందులు లేకుండా నామినేషన్లకు ఐదు కౌంటర్లు ఏర్పాటు. చేయనున్నారు. మనోహరాబాద్ ఎంపీడీవో ఆకుల రవీందర్. గురువారం తెలిపారు. మనోహరాబాద్ మండలంలో రెండో విడత ఎన్నికలు ఉండడంతో ఈ నెల 30 నుండి డిసెంబర్ -02 వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుందని నామినేషన్ల ప్రక్రియ కోసం అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని మనోహరాబాద్ ఎంపీడీవో ఆకుల రవీందర్ సూచించారు. నామినేషన్ల అనంతరం అభ్యంతరాలు స్క్రూటినీ వంటివి ఉంటాయని తెలిపారు. నామినేషన్ వేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతాను తెరవాల్సి ఉంటుందని తెలిపారు. అలాగే అభ్యర్థి వెంట కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. నామినేషన్లకు సంబంధించి దరఖాస్తు ఫారం, ఫీజుల వివరాలు, సమర్పించాల్సిన సర్టిఫికెట్లు లాంటి వివరాలు గ్రామ కార్యదర్శుల ద్వారా గ్రామాల గ్రూపులలో వేయడం జరిగిందని అభ్యర్థులు పూర్తి వివరాలతో నామినేషన్లను సమర్పించాలని ఆయన సూచించారు. నామినేషన్ల ఫీజు వివరాల ప్రకారం సర్పంచ్ అభ్యర్థులు ఎస్సీ ఎస్టీ బీసీ 1000, ఇతరులు 2000, వార్డ్ సభ్యులకు ఎస్సీ ఎస్టీ బీసీ లకు 250, ఇతరులు 500 చెల్లించాల్సి ఉంటుందన్నారు. నామినేషన్ వేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒకరోజు ముందే బ్యాంకు ఖాతాను తెరవాల్సి ఉంటుందని ఆయన సూచించారు. నామినేషన్లను సజావుగా జరిగే విధంగా రైతు వేదికలో ఐదు కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామాల వారిగా ఆయా కౌంటర్లలో అభ్యర్థులు నామినేషన్లను వేయాలని ఆయన సూచించారు. ఒకటో కౌంటర్లో మనోహరాబాద్, పాలాట, పోతారం గ్రామాలు ఉంటాయని నామినేషన్ల స్వీకరణ కోసం ఆర్ఓ మల్లేశం, ఏ ఆర్ ఓ వెంకటేశ్వర్లు ఉంటారని తెలిపారు, అలాగే రెండో కౌంటర్లో లింగారెడ్డిపేట్, రామాయపల్లి, పరికిబండ, గౌతొజిగూడ గ్రామాలు ఉంటాయని వీటిలో ఆర్వో హరికృష్ణ, ఏ ఆర్ ఓ అశోక్ లో ఉంటారని, మూడవ కౌంటర్లో రంగాయపల్లి, వెంకటాపూర్ అగ్రహారం, చెట్ల గౌరారం, కోనాయిపల్లి పిటి గ్రామాలు ఉంటాయని వీటిలో ఆర్వో మహంకాళి, ఏఆర్వో శ్రీనివాస్ రావులు ఉంటారు అని, నాలుగవ కౌంటర్లో కూచారం, జీడిపల్లి, ముప్పిరెడ్డిపల్లి గ్రామాలు ఉంటాయని వీటిలో ఆర్వో సంజీవరావు, ఏఆర్ఓ శ్రీనివాసులు ఉంటారని, ఐదవకౌంటర్లో దండుపల్లి, కాళ్ళకల్ , కొండాపూర్ గ్రామాలు ఉంటాయని వీటిలో ఆర్వో మహేందర్, ఏ ఆర్ ఓ భాస్కర్ రెడ్డిలు ఉంటారని ఆయన తెలిపారు. నామినేషన్లను వేసే అభ్యర్థులకు ఇబ్బందులు కలుగకుండా రైతు వేదికలోని మూడు ద్వారాల ద్వారా వచ్చి నామినేషన్లను వేయుటకు ఏర్పాట్లు చేశామని ఎంపీడీవో ఆకుల రవీందర్ సూచించారు.

# విద్యార్థుల జీవితాల్లో అక్షర జ్యోతిని వెలిగిస్తాం అధ్యక్షులు మచ్చందర్, ప్రధాన కార్యదర్శి మహేశ్ కుమార్





**నారాయణఖేడ్ నవంబర్ 27 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ మనూర్ మండలం నూతన కమిటీని గురువారం ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా మచ్చందర్, ప్రధాన కార్యదర్శి గా మహేశ్ కుమార్, గౌరవ అధ్యక్షులుగ అవుసలి వెంకటేశం, ఉపాధ్యక్షులు గ రఘు, రాజు, కోశాధికారిగ అంజయ్య, బోరంచ, మనూర్ కాంప్లెక్స్ కన్వీనర్లు గా గోవర్ధన్, మల్లికార్జున్, కో కన్వీనర్లు గ శేరి రాజు, శివకుమార్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మనూర్ మండల అధ్యక్షులు మచ్చందర్, ప్రధాన కార్యదర్శి మహేశ్ కుమార్ లు మాట్లాడుతూ....విద్యార్థుల జీవితాల్లో అక్షర జ్యోతిని వెలిగిస్తాం అని తెలిపారు. తాము విద్యను నేర్పిస్తున్న విద్యార్థులు క్రమశిక్షణతో దేశ భవిష్యత్తు బాగు కోసం, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను, ప్రజల బాగు కోసం కాకుండా, ఉన్నతమైన స్థానం సంపాదించి గౌరవపదమైన ఉద్యోగం సాధించుట కోసం మెలకువలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించడం లక్ష్యం పెట్టుకున్నామన్నారు. అంతేకాకుండా ఉపాధ్యాయ సమస్యల సాధనలో బాధ్యతాయుతంగా ఉంటూ, ప్రభుత్వ పాఠశాల ల బలోపేతానికి, విద్యార్థుల సర్వతోముఖాభి వృద్ధి కి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఎన్నికల పరిశీలకులు పెంటరెడ్డి, అధ్యక్ష కార్యదర్శులు దత్తాత్రి, సుధాకర్, జిల్లా బాధ్యులు రామకృష్ణా రెడ్డి, వినయ్, చంద్రకాంత్, చంద్రశేఖర్,లక్ష్మణ్ వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# మెదక్ విద్యుత్ డిఈఈ గా రామేశ్వర స్వామి బాధ్యతలు



**మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 27 :** మెదక్ నూతన విద్యుత్ డివిజనల్ ఇంజనీర్ గా రామేశ్వర స్వామి గురువారం బాధ్యతలు స్వీకరించారు. తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు రిటైర్డ్ బోర్డు ఎంప్లాయిస్ అసోసియేషన్, మరియు టీజీ. రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరపున విద్యుత్ శాఖ మెదక్ డివిజన్ ఇంజనీర్ గా బాధ్యతలు స్వీకరించిన రామేశ్వర స్వామిని ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ గౌరవ అధ్యక్షులు బండ నారాయణ జిల్లా అధ్యక్షులు , అమర్ నాథ్ జిల్లా సెక్రటరీ మధు సుధాన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## నేడు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

### మండల పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్



**కొల్చారం, (ప్రజా జ్యోతి) నవంబర్ 27:** స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు షేక్ సాహెబ్ దర్గా వద్ద ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేశం గౌడ్ తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేయు ఆసక్తిగల నాయకులు యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచు, ఎంపీటీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున సమావేశానికి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. జరగబోయే ఎన్నికల్లో మండలంలో అత్యధిక సర్పంచ్ స్థానాలు గెలిపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. ముఖ్యమంత్రి తెలంగాణ అభివృద్ధి ప్రదాత ఎనుముల రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని మల్లేశం గౌడ్ అన్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో నూరుశాతం ఉత్తీర్ణతే లక్ష్యం



**సంగారెడ్డి, నవంబర్ 27, ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : -** కంది మండలం , చేర్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదుల్లో జరుగుతున్న బోధనా పద్ధతులను పరిశీలించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడారు. విద్యార్థులను సిలబస్ ఎంతవరకు పూర్తయింది, రెగ్యులర్, ప్రత్యేక తరగతులు ఎలా జరుగుతు న్నాయి అన్నవిషయాలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక తరగతులు బాగా నిర్వహిస్తున్నారని, చక్కగా చదువుకుంటున్నట్లు విద్యార్థులు కలెక్టర్కు తెలిపారు . విద్యార్థులందరికీ ప్రతిరోజూ స్నాక్స్ అందుతున్నాయా, మిడ్డే మీల్ నాణ్యత ఎలా ఉంది, అనే విషయాలపై ఉపాధ్యాయులను కలెక్టర్ ఆరాతీసారు. పాఠశాల హాజరు శాతం, పదవ తరగతి విద్యార్థుల ప్రిపరేషన్, మాక్ టెస్టులు ఎంతవరకు నిర్వహిస్తున్నారన్న అంశాలను ప్రత్యేకంగా సమీక్షించారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థులు మరింత క్రమశిక్షణతో చదువుకోవాలని కలెక్టర్ సూచించారు . ఈసారి మంచి మార్కులు సాధించి పాఠశాల పేరును ,జిల్లా పేరును ఉన్నతంగా నిలబెట్టాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై మరింత ప్రత్యేక దృష్టి సారించి, అవసరమైన అకడమిక్ సపోర్ట్ అందించాలని సూచించారు . కలెక్టర్ వెంట విద్యా శాఖ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# టీఎన్జీవోల ఆధ్వర్యంలో ఘనంగా కలెక్టర్ జన్మదిన వేడుకలు



**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 27:** టీఎన్జీవోల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షులు దొంత నరేందర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్ కుమార్ తో కలిసి కలెక్టర్ ను శాలువా పుష్పగుచ్ఛం తో సన్మానించి కేక్ కటింగ్ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలోని ఉద్యోగులు విధినిర్వహణలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని మరింత పారదర్శకత పెరిగే విధంగా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేసి జిల్లాను వేగవంతంగా అభివృద్ధి చేసే విధంగా తోడ్పాటు ఇవ్వాలని ఉద్యోగులకు సూచించారు. ఈ వేడుకలలో జిల్లా సహాధ్యక్షులు ఎండి ఇక్బల్ పాషా, కోశాధికారి ఎం చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి పోతురాజు శంకర్, మెదక్ యూనిట్ అధ్యక్షులు ఆరేళ్ల రామా గౌడ్, నాయకులు సంతోష్, శ్రీకాంత్, సత్యనారాయణ, సలీం, రిజ్వానలి, శివరాం, హారిక, రామకృష్ణ తదితర ఉద్యోగులు ఉన్నారు.

# బాలికల భవిష్యత్ కోసం ముందుకు రావాలి

**మెదక్ బాలికల జూనియర్ కళాశాలలో బాల్య వివాహాలపై పోలీసుల అవగాహన సదస్సు**

**ప్రతి ఒక విద్యార్థిని ఇతరులకు అవగాహన కల్పించే అంబాసిడర్ గా మారాలి**

**జిల్లా అదనపు ఎస్పీ మహేందర్**




మెదక్ (ప్రజాజ్యోతి ) నవంబర్ 27 : మెదక్ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం బాల్యవివాహ నిర్మూలనకు సంబంధించిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి, బాల్యవివాహాలు సమాజ అభివృద్ధికి ఆటంకం కలిగించే ముఖ్య సమస్యగా గుర్తించిన నేపథ్యంలో, విద్యార్థినుల్లో చట్టపరమైన అవగాహన, స్వీయ రక్షణ, బాలల హక్కులపై అవగాహనా కల్పించడం కొరకు ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ, బాలికల విద్య సామాజిక పురోగతికి పునాది అని, విద్య అమ్మాయిలకు శక్తి, ధైర్యం, సొంత నిర్ణయాలు తీసుకునే ఆత్మవిశ్వాసం కల్పిస్తుందని, బాల్యవివాహం అమ్మాయిల జీవితాన్ని, విద్య, ఆరోగ్యం, ఆర్థిక స్థిరత్వం, వంటి అనేక విషయాల్లో వెనక్కు నెట్టే ప్రమాదకరమైన చట్ట వ్యతిరేక చర్య అని, అలాగే 18 సంవత్సరాల లోపు అమ్మాయిలకు వివాహం చేయడం బాల్యవివాహాల నిరోధక చట్టం %-% 2006 ప్రకారం శిక్షార్హ నేరమని గుర్తు చేస్తూ, తల్లిదండ్రులు, బంధువులు, గ్రామ పెద్దలు లేదా ఇతరులు ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. సమాజంలో బాల్యవివాహాల నిర్మూలనకు విద్యార్థినుల పాత్ర ఎంతో ముఖ్యమని, వారు ఇతరులకు అవగాహన కల్పించే అంబాసిడర్లుగా మారాలని, బాల్యవివాహాలపై సమాచారం లభించినా వెంటనే 100 నెంబర్ లేదా సమీప పోలీస్ స్టేషన్కు తెలియజేయాలని, బాలికల భవిష్యత్తు రక్షించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందనీ, సమాజం కూడా ఈ సమస్యను నిర్మూలించడంలో భాగస్వామ్యం కావాలని అదనపు ఎస్పీ తెలిపారు. భారోసా, సాఖీ మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సిబ్బంది బాల్యవివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక సమస్యలను వివరంగా విద్యార్థినులకు తెలియజేశారు. బాధితులకు అందించే న్యాయ సహాయం, కౌన్సిలింగ్, పునరావాస సేవలు, హెల్ప్లైన్ నంబర్లు వంటి ముఖ్య సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయ డి డబ్ల్యు ఓ హేమ భార్గవి, ఎసై సుచిత, అధ్యాపకులు, షీ టీం, సఖీ, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతులకు ఇబ్బంది లేకుండా చర్యలు

### - పిఏసిఎస్ చైర్మన్ బాదే చంద్రం

### - చైర్మన్ సన్మానించిన పలువురు బిఆర్ఎస్ నాయకులు

**రామాయంపేట ప్రజా జ్యోతి నవంబర్ 27** ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని రామాయంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్ బాదే చంద్రం స్పష్టం చేశారు.పీఏసీఎస్ చైర్మన్‌గా ఆయన తిరిగి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా, పలువురు బీఆర్ఎస్ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ చంద్రం మాట్లాడుతూ, రామాయంపేట పీఏసీఎస్ పాలకవర్గం పదవీ కాలాన్ని ప్రభుత్వం పొడిగించకపోవడంతో, తాము హైకోర్టును ఆశ్రయించామని తెలిపారు. పాలకవర్గం పదవీ కాలాన్ని పొడిగించాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందని, దీంతో తనతో పాటు పాలకవర్గం సభ్యులు ఈ నెల 19న తిరిగి బాధ్యతలు స్వీకరించినట్లు వివరించారు.ఇప్పటివరకు 1,20,000 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామని, మరో 60,000 క్వింటాళ్లు కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. రైతులకు ఏవైనా సమస్యలు ఎదురైతే, వాటిని తమ దృష్టికి తీసుకురావాలని చైర్మన్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు నరేందర్, నగేష్, వెంకట్ గౌడ్ తో పాటు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**హత్నూర ప్రజా జ్యోతి. నవంబర్ 27.** స్థానిక సర్పంచ్ వార్డు సభ్యుల ఎన్నికలు ప్రశాంతంగా జరుపుకోవాలని సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ గురువారం నాడు మండల కేంద్రమైన హత్నూర పోలీస్ స్టేషన్లో ఆయన మాట్లాడారు. గ్రామాలలో ఎన్నికలు సజావుగా జరగాలని ఆయన పిలుపు నిచ్చారు. ఎలాంటి అవంచనీయ సంఘటన జరగకుండా గ్రామాలలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పిలుపునిచ్చారు. వేరే ప్రాంతాల నుండి ఎన్నికలో రిగ్గింగ్ పాల్పడితే తప్పవనిఆయన హెచ్చరించారు. వివిధ పార్టీలకు చెందిన నాయకులు అధికారులకు సహకరించాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రామాలలో నామినేషన్ల ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఏదైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు డిఎస్పి ప్రభాకర్ రెడ్డి. బొల్లారం సిఐ రమణారెడ్డి. హత్నూర ఎస్సై శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు



# నామినేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ (ప్రజాజ్యోతి) నవంబర్ 27:**గ్రామ పంచాయతి ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ను అనుసరిస్తూ మెదక్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫికేషన్ లు జారీ చేసి, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. మెదక్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని 06 మండలాలైన , అల్లాదుర్గ్, రేగోడు, టేక్మాల్ ,హవేలీ ఘన్పూర్, పాపన్నపేట , శంకరంపేట ఆర్, 160 సర్పంచ్, 1402 వార్డు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నేపథ్యంలో రేగోడు, శంకరంపేట ఆర్, అల్లాదుర్గ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాలలో ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ రాజ్ గురువారం ఆకస్మికంగా సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. నామపత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, వీడియోగ్రఫీ, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించిన అఫిడవిట్ లను ఏ రోజుకు ఆ రోజు నోటీసు బోర్డులపై ప్రదర్శిస్తూ, జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, పై అధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ రమాదేవి స్థానిక అధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లి పంచాయతీలో రిజర్వేషన్లలో న్యాయం జరగలేదని ఎంపీడీవోకు వినతిపత్రం



**అల్లాదుర్గం నవంబర్ 27 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గం.. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని రెడ్డిపల్లి పంచాయతీ రిజర్వేషన్లు లో20 25 నోటిఫికేషన్లు లోఎస్సీలకు అన్యాయం జరిగిందని గురువారం ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డికి ఎస్సీ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డిపల్లి పంచాయతీ లో 1100 మంది జనాభా ఉండగా అందులో 400 మంది ఎస్సీ నిష్పత్తి జనాభా ఉందని ఎన్నికల్లో ఎస్సీ సామాజిక వర్గాన్ని ఒక వార్డు కేటాయించడం అన్యాయమన్నారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీలకు 3 వార్డులు ఉండాలి కానీ ఒక వార్డ్ కేటాయించడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్సీలకు జనాభా ప్రాతిపదికన మూడు వార్డుల కేటాయించేలా ప్రభుత్వానికి నివేదించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ నాయకులు వేదాంత మౌర్య ,కర్రెల నరసింహులు, బి నారాయణ తదితరులు ఉన్నారు.

## అక్రమ మద్యం అమ్ముతున్న ఇద్దరీ పై కేసు నమోదు

**అల్లాదుర్గం నవంబర్ 27 (ప్రజాజ్యోతి)** అల్లాదుర్గ్ మండలం గడిపెద్దాపూర్ గ్రామం లో పలు కిరాణా షాప్ లలో అక్రమ మద్యం అమ్ముతున్నారు అనే సమాచారం తో అల్లాదుర్గ్ ఎస్సై శంకర్ తన సిబ్బందితో గడీపేద్దాపూర్ లో గల కిరణ్ షాపులో సోదాలు నిర్వహించగా చిన్న రావు, శివ యొక్క కిరాణా షాప్ లో అక్రమ మద్యం అమ్ముతున్నందున్న, అట్టి మద్యం ను సీజ్ చేసి వారి పైన కేసు నమోదు చేసినట్లు ఎస్సై శంకర్ తెలిపారు.



# దశాబ్దాలు గడుస్తున్నా...అవే పరిస్థితులు

## గైరాన్ తాండకు వెళ్లే వాగుపై వంతెన లేకపోవడంతో రెండు తాండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు

**సిర్గాపూర్ డిసెంబర్ 27(ప్రజాజ్యోతి):** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల పరిధిలోని గైరాన్ తాండకు వెళ్లే వాగుపై వంతెన లేక పోవడంతో రెండు తాండాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. వాగుకు ఇరువైపులా ఉన్న ఈ తాండాల ప్రజలు ఆటోలు, జీపులు, ద్విచక్ర వాహనాలపై నేరుగా వాగులోంచే ప్రయాణించాల్సి వస్తోంది. దశాబ్దాలు గడుస్తున్నా రోడ్డు సౌకర్యం, వంతెన నిర్మాణం చేపట్టకపోవడంపై స్థానికులు వాపోతున్నారు. పాలకులు, అధికారులు స్పందించి వంతెన నిర్మించాలని వారు కోరుతున్నారు.



# బాపూజీ ఆశయాలను కొనసాగిద్దాం






## వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతకు ప్రాముఖ్యత ఇవ్వాలి

## కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సమీరా నజ్మీన్, ప్రోగ్రాం అధికారి సురే

నర్సాపూర్ (ప్రజాజ్యోతి)
మండలంలోని పెద్ద చింతకుంట, నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు బుధవారం 'స్వచ్ఛత ఈ సేవ' కార్యక్రమాన్ని చేపట్టారు. యువతలో సామాజిక బాధ్యతను పెంచే లక్ష్యంతో కళాశాల యాజమాన్యం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ అధికారి సురేష్ పర్యవేక్షణలో సుమారు 50 మంది వాలంటీర్లు కళాశాల ప్రాంగణంలోనీ పిచ్చి మొక్కలు, చెట్ల పొదలు, ప్లాస్టిక్ బాటిల్లు తొలగించి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 'వైస్ ప్రిన్సిపల్' మాట్లాడుతూ.. చదువుతోపాటు సమాజసేవలో పాల్గొనడం చాలా ముఖ్యమని పేర్కొన్నారు. వాలంటీర్లు చూపించిన ఈ నిబద్ధత మరియు స్వచ్ఛత ఎంతో అభినందనీయమన్నారు. 'ప్రోగ్రామింగ్ అధికారి సురేష్' మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, పర్యావరణ పరిరక్షణ పరిశుభ్రత పై అవగాహన పెరగడంతో పాటు ఆరోగ్య సమాజ నిర్మాణానికి నాంది అని హితవుపలికారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత, రవికుమార్,హేమంత్ పాల్గొనగా వాలంటీర్లు శ్రీకాంత్, అజయ్, మేఘన, అఖిల, అశ్విని, స్ఫూర్తి తదితరులు శ్రమదానంలో భాగస్వామ్యులయ్యారు.

## దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలలో కొత్త గ్రిల్ ఏర్పాటు

**శివ్వంపేట ప్రజాజ్యోతి నవంబర్ 26:**
దాతల సహకారంతో శివ్వంపేట మండల కేంద్రంలో హనుమాన్ నగర్ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో కొత్తగా గ్రిల్ ఏర్పాటు చేశారు.పాఠశాల భద్రతను మెరుగుపరచడం,విద్యార్థులకు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తెలిపారు.ఉపాధ్యాయురాలు అరుణ చొరవతో దాతలు స్వయంగా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందించడంతో పాఠశాల భవనానికి ప్రధాన ప్రవేశ ద్వారానికి అధిక ప్రమాణాల ఇనుము గ్రిల్ అమర్చారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది,తల్లిదండ్రులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రిల్ ఏర్పాటు వల్ల పాఠశాల భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడుతాయని,విద్యార్థులు నిర్బంధంగా పాఠాలు నేర్చుకునే అవకాశం పెరుగుతుందని అధికారులు, కాలనీవాసులు అభిప్రాయపడ్డారు.




## శ్రీ గురు దత్తజయంతి సందర్భంగా అఖండ హరినామ సప్తాహ నిర్వహణ.. గురుదత్త జయంతి ఉత్సవ కమిటీ

**కల్హేర్, 27. నవంబర్ ట ప్రజా జ్యోతి.**
సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం అన్ని మండలాల భక్తులకు తెలియజేయునది ఏమనగా,కల్హే ర్ మండల కేంద్రంలోని శ్రీ గురుదత్త జయంతి పురస్కరించుకొని. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా శ్రీ దత్తజయంతి నిమిత్తం హ. భ. వి శ్రీ అవధూత గజేంద్ర కరణ భారతి మహారాజ్ గార్ల ఆశీస్సులతో, స్వస్తి శ్రీ విశ్వావసు నామ సంరం మార్గశిర శు? అష్టమి తేది: 28-11-2025 శుక్రవారం రోజు నుండి ప్రారంభమై తేది: 04-12-2025 గురువారం రోజున గాధాపూజ శ్రీ దత్తజయంతి కార్యక్రమము జరుగును తదుపరి మార్గశిర బహుళ పాడ్యమి తేది: 05-12-2025 శుక్రవారం రోజు దిండి గోపాల కాల ఉత్సవ కార్యక్రమము కల్హేర్ గ్రామమునందున ఆఖండ హరినామ సప్తాహ నిర్వహించ బడును. కావున భక్తులందరు ఈ కార్యక్ర మంలో పాల్గొని విజయవంతం చేయగలరని మనవి. రోజువారి కార్యక్రమ వివరములు: ఉ? 4 గం?ల నుండి 6 గం?ల వరకు కాకడ హారతి, ఉ 10 గం?ల నుండి మ? 12 గం?ల వరకు గాథభవిన, సా? 6 గం?ల నుండి 7గం౦ల వరకు హరిపాఠ్ రా? 9




గం?ల నుండి 11 గం?ల వరకు కీర్తనం రా? 12 గం?ల నుండి ఉ? 3 గం?ల వరకు హరిలాగర్ జరుగును.
తేది: 28-11-2025 శుక్రవారం రోజున హ.భ.వి. శ్రీ రమేష్ పాటిల్ మహారాజ్ సుకల్తీర్
29-11. నవంబర్ హ.భ.ఐ. రమేష్ రెడ్డి మహారాజ్ మానూర్ తేది: 30-11-. ఆదివారం రోజున హ.భా.వి. శ్రీ అవధూత కరణ్ గజేంద్ర భారతి మహారాజ్ అంతరామ
01. డిసెంబర్. హ.థ.వి. శ్రీ హన్మారెడ్డి మహారాజ్ వాసర్ కాగర్ గ్రామాలు మా జిజిపేట్, మోల్లూర్
: **02-12-**. నా.భ.వి. శ్రీను మహారాజ్ తాపూర్ తేది: 03-12-2025 బుధవారం రోజున హ.భ.వి. శ్రీ విక్టల్రావు పటేల్ అంతార్గమ తేది: 04-12-2025 గురువారం రోజున హ.భ.వి. శ్రీ నందు మహారాజ్ పెద్ద కోయే నర్సంపల్లి
80: 05- డిసెంబర్6 హ.శ్రీ వెంకట్రావు దేశాయి దేగుల్వాడి (కాల కీర్తనము)
గాయనాచార్యులు: శ్రీ నాగిరెడ్డి., బెందాళ్ శ్రీ మల్లన్న. ఫత్తేపూర్, శ్రీ డాకారెడ్డి రాయిపల్లి
**మృదంగ వాధ్యులు:** శ్రీ మారుతి సుంకనాళ్ శ్రీ మల్లన్న ఫత్తేపూర్
**విశాప్రముఖులు:** శ్రీ హన్మారెడ్డి వాసర్, కాకడ ప్రముఖులు: శ్రీ హన్మా రెడ్డి నాసర్
**కార్యస్థలం** : శ్రీ దత్తాత్రేయ మందిరం, జ్యోతి మహారాజ్ మఠసంస్థానం, గ్రా? మం? కల్హేర్, ఆ సంగారెడ్డి
**-ఆహ్వానించువారు:-**సమస్త గ్రామ ప్రజలు, భజన మండలి కల్హేర్ గ్రామము మం? కల్హేర్, సంగారెడ్డి (తెలంగాణ) సెల్: 8897854032, 9989680346